WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

21-12-2024

## అమిత్ షాకు మంత్రిగా అర్హత లేదు

- అంబేద్కర్ ను అవమానించటంపై ఆందోళనలకు పిలుపు
- హిందుత్వ రాజ్యమే బీజేపీ లక్ష్యం
- అదానీతో దావూస్ ఒప్పందాన్ని రేవంత్ రద్దు చేసుకోవాలి..
- కాంగ్రెస్ కంటే బీజేపీ అత్యంత ప్రమాదకరం
- మతోన్మాద బీజేపీని తిప్పికొట్టేందుకే కాంగ్రెస్ తో కూటమి
- ఇల్లెందులో సీపీఐ (ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో
- మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని ప్రారంభోపన్యాసం

02



## వన్‌టర్మ్ రిజర్వేషన్

- స్థానిక ఎన్నికల్లో ఐదేళ్ళకోకసారి రిజర్వేషన్ల మార్పు..
- నూతన పంచాయతీ రాజ్ చట్టంలో పొంద పరిచిన ప్రభుత్వం
- ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్న పోటీకి అర్హత..
- వచ్చే ఎన్నికల నుంచే అమలు..

05

**పాలేరు, డిసెంబర్ 20,మహా:** తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వం చేపట్టిన నూతన విధానాన్ని రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. పంచాయతీ రాజ్ చట్టంలో మార్పులు చేస్తూ పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లును గురువారం అసెంబ్లీలో పాస్ చేసింది.. దీంతో స్థానిక ఎన్నికల్లో అనేక మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఇక నుంచి గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఐదేండ్లకోసారి రిజర్వేషన్లు మారనున్నాయి.




## జనం కోసమే పని చేస్తా... జనం మధ్యనే ఉంటా

- ఎన్నికల వరకే రాజకీయాలు...
- ఆ తరువాత సేవే.. పాలేరు మాజీ శాసససభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి

02

**నేలకొండపల్లి, డిసెంబర్ 20 మహా:** ప్రస్తుత రాజకీయ నాయకుల మాటలను ప్రజలు అసహించుకుంటున్నారని... పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి అన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో శుక్రవారం పర్యటించారు. అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.





# నూతన రెవెన్యూ చట్టం ఆమోదం

02

## స్పీకర్‌ను సన్మానించిన పొంగులేటి

“ రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూపుదిద్దుకున్న భూభారతి నూతన రెవెన్యూ చట్టం 2024కు ఈరోజు శాసనసభ ఆమోదం లభించింది. ఈ సందర్భంగా శాసనసభలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో చట్టాన్ని రూపొందించేందుకు ప్రత్యేక కమిటీలు పనిచేసినట్లు మంత్రి తెలిపారు.

ఖమ్మం ,మహా





# నూతన రెవెన్యూ చట్టం ఆమోదం

**ఖమ్మం , డిసెంబరు 20, మహా:** రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూపుదిద్దుకున్న భూభారతి నూతన రెవెన్యూ చట్టం 2024కు ఈరోజు శాసనసభ ఆమోదం లభించింది. ఈ సందర్భంగా శాసనసభలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు.శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో చట్టాన్ని రూపొందించేందుకు ప్రత్యేక కమిటీలు పనిచేసినట్లు మంత్రి తెలిపారు. భూసమస్యల పరిష్కారంతోపాటు వ్యవసాయానికి, అభివృద్ధికి ఈ చట్టం బాటలు వేసిందని పేర్కొన్నారు.సభలో చట్టానికి ఏకగ్రీవంగా మద్దతు లభించిందని, ప్రజల సమస్యలు త్వరలోనే తీర్చబోతున్నామని ప్రభుత్వ ప్రతినిధులు తెలియజేశారు. భూభారతి చట్టం ద్వారా సమగ్ర భూ డేటాబేస్, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే సేవలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వివరించారు. ఈ చట్టం అమలుతో భూ వివాదాలు, హక్కుల సమస్యలు సత్వర పరిష్కారం పొందగలవని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# అమిత్ షాకు మంత్రిగా అర్హత లేదు

## సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**ఇల్లెందు, డిసెంబర్ 20, మహా:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించేలా మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ఆ పదవిలో కొనసాగే అర్హత లేదని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. తక్షణమే హోం మంత్రిగా అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు లేకపోతే ఈ దేశానికి భవిష్యత్తు ఉండదన్నారు. మతోన్మాద ఫాసిస్ట్ బీజేపీని తిప్పికొట్టేందుకే కాంగ్రెస్ తో కలిసి ఇండియా కూటమిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇల్లెందు? 24 ఏరియా సింగరేణి కమ్యూనిటీ హాల్ లో శుక్ర, శనివారాలు నిర్వహించే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఐ (ఎం) మూడో మహాసభల్లో తమ్మినేని ప్రారంభోపన్యాసం చేశారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే ఒకే ఎన్నిక విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం రద్దయితే ఈ విధానంలో కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకున్నా అదీ గత సర్కారు ఎన్ని రోజులు పాలించిందో ఐదేళ్లలో ఆ సమయాన్ని మినహాయించి మిగిలిన కాలానికి మాత్రమే ప్రభుత్వం అధికారంలో ఉంటుందని వివరించారు. జెమిలి ఎన్నికలు ప్రాంతీయ పార్టీలకు, ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ మహాసభలకు పరిశీలకులుగా సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర పరిశీలకులు బండారు రవికుమార్, సీనియర్ నాయకులు మీడియం బాబూరావు, కొండపల్లి పావన్, రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, యర్రా శ్రీకాంత్, నాయకులు ఆనందాచారి వ్యవహరించారు.

# జనం కోసమే పని చేస్తా... జనం మధ్యనే ఉంటా

## పాలేరు మాజీ శాసససభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి

**నేలకొండపల్లి, డిసెంబర్ 20 మహా:** ప్రస్తుత రాజకీయ నాయకుల మాటలను ప్రజలు అసహించుకుంటున్నారని... పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి అన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో శుక్రవారం పర్యటించారు. అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఎన్నికల వరకే రాజకీయాలు అని... అ తరువాత ప్రజలకు సేవ చేయటమే నా అభిమతం అన్నారు. రాజకీయాలు అనేది ఒక పార్టు మాత్రమేనని పేర్కొన్నారు. కానీ య్యూమన్ రిలేషన్స్... పర్సనల్స్ –రిలేషన్స్ దెబ్బతినకూడదని అన్నారు. కానీ ప్రస్తుతం రాజకీయ నాయకుల మాటలు బాదేస్తుందని అన్నారు. ఇప్పటి వరకు నేను ఎవరిని,కించపరిచే విధంగా మాట్లాడలేదని... నన్ను ఎవరూ కించపరచలేదని అన్నారు. జనం కోసమే పని చేస్తానని.. జనం మధ్యనే ఉంటానని పేర్కొన్నారు. ఎన్నికలలో ప్రజలు ఓట్లు కోసం డబ్బులు తీసుకోకుండా... అందుబాటులో ఉంటూ పని చేసే వారినే ఎన్నుకోవాలని అన్నారు. నా సోంత పైసలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. 2009 లోనే రూ.80 లక్షలతో నియోజకవర్గం అభివృద్ధి కోసం ఖర్చు చేసినట్లు తెలిపారు. డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండ లాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, వెన్నబోయిన శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, మరికంటి రేణుబాబు, కమదన ప్రవీణ్, చెరువు నరసింహారావు, శీలం వెంకటలక్ష్మి, కొండా కనకప్రసాద్, మాదాసు ఆదాం, నేరళ్ల నరసింహారావు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధి యువత చేతుల్లోనే ఉంది

## జూనియర్ కళాశాల సదస్సులో ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఎన్ శ్రీనివాస్

**ముదిగొండ డిసెంబర్ 20(మహా న్యూస్ ):** సమాజ అభివృద్ధి యువత చేతుల్లోనే ఉందని ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఎన్ శ్రీనివాస్ అన్నారు.ముదిగొండ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థిని, విద్యార్థులకు సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.సమాజంలో ఉన్న అనేక రుగ్మతులను రూపుమాపటానికి,దేశాన్ని మరింత అభివృద్ధి పదములో నడపటానికి విద్యార్థులు, యువత చురుకైన పాత్ర పోషిస్తేనే సాధ్యమవుతుందన్నారు.ఎయిడ్స్,కరోనా లాంటి రోగాలను అరికట్టటానికి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే కార్యక్రమాలు నిర్వహిస్తూ,డ్రగ్స్, మద్యపానం వంటి,ప్రమాదకర దోరణులా నిర్మూలనకు కృషి చేసి,ఉత్తమ విద్య ద్వారా సమాజ అభివృద్ధికి నడుము బిగించాలని ఎన్ శ్రీనివాస్ విద్యార్థులకు




సూచిస్తూ,సేవా కార్యక్రమాల గురించి వివరించారు.కళాశాల విద్యార్థిని,విద్యార్థులు చదువుపై దృష్టి సారించి జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం వెంకటేశ్వర్లు,కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు



# స్వయం ఉపాధితో జీవితాల్లో వెలుగు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.. నైపుణ్య అభివృద్ధి కేంద్రం ప్రారంభం

**కరుణగిరి బైపాస్ రోడ్‌లోని కారుణ్య కమ్యూనిటీ సెంటర్‌లో నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఆర్సీఎం బిషప్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో ముంపు ప్రాంత పర్యవసాయల కోసం ఏర్పాటు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, నైపుణ్య అభివృద్ధి ద్వారా స్వయం ఉపాధిని సాధించి, పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలన్నారు. వరదలతో నష్టపోయిన ప్రజలు ధైర్యంగా ముందుకు సాగి, నైపుణ్యాలు నేర్చుకుని జీవితాలను మెరుగు పరుచుకోవాలన్నారు.**

ఖమ్మం,మహా

ఈ కేంద్రం ద్వారా మహిళలు కుట్టుమిషన్, హెూమ్ నర్సింగ్, ఇస్త్రరాకులు, అగరవత్తుల తయారీ, బ్యూటీషియన్ వంటి రంగాల్లో నైపుణ్యం పొందుతారని కలెక్టర్ పేర్కొన్నారు. కోర్సులను పూర్తిచేసిన వారికి ప్రభుత్వం ఆర్థిక సాయం, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడతుందని తెలిపారు.

మహిళలు, వరద బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలపై కలెక్టర్ స్వయంగా వివరాలు తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణం, మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మొదటి విడతగా స్థలాలు ఉన్న వారికి ఇండ్ల నిర్మాణ పథకాలు అమలుచేస్తామని తెలిపారు.

అనంతరం, కలెక్టర్ రాజీవ్ గృహకల్ప సమీపంలోని మదర్ థెరిస్సా ఓల్డ్ ఏజ్ హెూమ్‌ను సందర్శించారు. ఆశ్రమంలో అనాథలకు అందిస్తున్న సేవలను పరిశీలించి, వరదల కారణంగా దెబ్బతిన్న భవనాల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాంప్రసాద్, ఫాదర్ తప్పేట శౌరీ వికార, ఫాదర్ మాధ్యు వరప్రసాద్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బొగ్గు, గనుల శాఖ సమావేశంలో వద్దిరాజు



**ఖమ్మం , డిసెంబర్ 20: మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పార్లమెంటులో జరిగిన బొగ్గు, గనుల శాఖ సంప్రదింపుల సంఘం సమావేశంలో పాల్గొన్నారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ. కిషన్ రెడ్డి అధ్యక్షతన పార్లమెంటు కమిటీ హాలులో ఈ సమావేశం జరిగింది.వద్దిరాజు రవిచంద్ర, బొగ్గు, గనుల శాఖ సంప్రదింపుల సంఘం సభ్యులుగా ఉన్నారు. ఆయన పెట్రోలియం, సహజ వాయువు పార్లమెంటరీ స్థాయి సంఘంలో కూడా సభ్యత్వం కలిగిన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో ఎంపీ రవిచంద్ర పలు ముఖ్య అంశాలపై చర్చలు జరిపారు, గనుల అభివృద్ధి, సురక్షిత కార్యకలాపాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బొగ్గు మరియు గనుల రంగ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు, నూతన విధానాల అమలుపై సమాలోచనలు జరిగాయి. ఎంపీ రవిచంద్ర పార్లమెంటరీ చర్చల్లో కీలక పాత్ర పోషిస్తుండటం, బొగ్గు, గనుల రంగాల ప్రగతికి తన మద్దతు అందించడంపై సభ్యుల అభినందనలు పొందారు.

## మైన్ డైమండ్ ఫెస్టివల్ ప్రారంభం



**ఖమ్మం సిటి, డిసెంబరు 20, మహా:** మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మైన్ డైమండ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ రాధికా, డాక్టర్ ప్రీతీ, డాక్టర్ స్నిగ్ధ లు ఈ ఫెస్టివల్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫెస్టివల్‌లో రోజువారీ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు, ప్లాటినం ఆభరణాలు విస్తృతంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు. డిసెంబర్ 7 నుండి జనవరి 12 వరకు ఫెస్టివల్ కొనసాగుతుందని 25% వరకు తగ్గింపు లభిస్తుందని వెల్లడించారు.

## కార్పొరేటర్ వైష్ణవి కాంగ్రెస్‌లో చేరిక



**ఖమ్మం సిటి, డిసెంబర్ 20: మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో, నగర మేయర్ పునుకొల్లు నీరజ సమక్షంలో, జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఆమె కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వైష్ణవి ప్రసన్నతో పాటు ఖమ్మం నగర బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు తొగరు భాస్కర్, సహాయ కార్యదర్శి తొగరు రమేష్, నగర ముస్లిం మైనారిటీ కార్యదర్శి షేక్ గౌస్ పాషాలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, 46వ డివిజన్ అధ్యక్షులు షేక్ రజి భాయ్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కోసూరి రమేష్ గౌడ్, వాలబోయిన వేంకటేశ్వర్లు సహా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### పార్టీ అభివృద్ధికి కృషి

**ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, "46వ డివిజన్ అభివృద్ధితో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వైష్ణవి ప్రసన్న కృషి చేస్తారని ఆశిస్తున్నాం. 46వ డివిజన్ ప్రజలకు కాంగ్రెస్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది," అని తెలిపారు.**

### వైష్ణవి ప్రసన్న స్పందన

**కార్పొరేటర్ వైష్ణవి ప్రసన్న మాట్లాడుతూ, "46వ డివిజన్‌లో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం ద్వారా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన గౌరవ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభివృద్ధి చర్యలతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితురాలిని. కాంగ్రెస్ పార్టీ మార్గదర్శనంలో 46వ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తాను," అని తెలిపారు.**

## కార్పొరేటర్ భర్త సతీష్‌పై ఆరోపణలను ఖండించిన 40వ డివిజన్ ప్రజలు



**ఖమ్మం సిటి, డిసెంబర్ 20: మహా:** 40వ డివిజన్ లోని కమ్యూనిటీ హాల్ పై జరుగుతున్న వివాదం నేపథ్యంలో కార్పొరేటర్ భర్త దాదే సతీష్ పై వచ్చిన ఆరోపణలను స్థానిక ప్రజలు ఖండించారు. ఈ హాల్ నిర్మాణానికి 2005లో కీర్తిశేషులు దాదే భాస్కర్ రావు సహకారంతో స్థానిక పెద్దలు చందాలు వేసి భవనం నిర్మించినట్టు గుర్తుచేశారు. దీనికి అంబేద్కర్ మాల సంఘం భవన్ అని పేరు పెట్టి, అన్ని వర్గాల కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు తెలిపారు.ప్రజల మాటల ప్రకారం, ఈ భవనం వ్యక్తిగతంగా ఎవరికీ సంబంధం లేకుండా ఫంక్షన్లు, బోనాలు, ముత్యాలములు, కుల సంఘ సమావేశాలు, పంచాయతీలకు ఉపయోగిస్తున్నట్లు వివరించారు. అయితే ఇటీవల సతీష్ పై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని ప్రజలు స్పష్టం చేశారు.

## ఎఫ్.పి.సి. సిఈఓ ఉద్యోగం దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం, డిసెంబర్ 20:మహా:** తిరుమలాయపాలెం మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ (ఎఫ్.పి.సి) లో ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సిఈఓ) పదవికి తాత్కాలిక నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఎఫ్.పి.సి. చైర్మన్ గోవింద కవిత తెలిపారు. అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్, అగ్రికల్చర్ మార్కెటింగ్, అగ్రికల్చర్ బిజినెస్ మేనేజ్మెంట్ లేదా అగ్రికల్చర్ డిప్లొమా పత్రాలతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండి, వ్యవసాయ రంగంలో కనీసం ఒక సంవత్సరం అనుభవం కలిగినవారు ఈ ఉద్యోగానికి అర్హులని పేర్కొన్నారు.

## ఓం ప్రకాశ్ చౌతాలా మృతి పట్ల నామ విచారం



**ఖమ్మం సిటి, డిసెంబరు 20, మహా:** భారత 6వ ఉప ప్రధాని చౌదరి దేవి లాల్ కుమారుడు ఇండియన్ నేషనల్ లోక్ దళ్ అధ్యక్షుడు, హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్ చౌతాలా మృతిపట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ విచారం వ్యక్తం చేసారు. శుక్రవారం గురుగ్రామ్‌లో ఓం ప్రకాష్ చౌతాలా గుండెపోటుతో తుదిశ్వాస విడిచారని ఆయన తన జీవింతాంతం రాష్టానికి, ప్రజలకు సేవ చేశారు వారి మరణం తీరని లోట అని అన్నారు. ఓం ప్రకాశ్ చౌతాలా మంచి వ్యక్తి అని 1989 నుండి 2005 వరకు హర్యానాకు ముఖ్యమంత్రిగా పని చేసారన్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని నామ గుర్తు చేసుకుంటూ ఆయన రైతుల పక్షపాతి అన్నారు. 15వ లోక్ సభ లో నామ టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఉన్న సమయాన పలుమార్లు వారి తండ్రి చౌదరి దేవి లాల్ జయంతి వేడుకుల్లో పాల్గొనడం జరిగిందని, ఆ సభల్లో రైతులు భారీగా పాల్గొనే వారని నామ పేర్కొన్నారు. ఓం ప్రకాశ్ చౌతాలా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సింగరేణి మణుగూరు ఏరియాలో ప్రమాదం కార్మికుడు మృతి

**ఖమ్మం సిటి, డిసెంబర్ 20, మహా:** సింగరేణి మణుగూరు ఏరియా ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో ప్రమాదం చోటుచేసుకుని ఓ కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన సింగరేణి సేఫ్టీ వారోత్సవాల సమయంలో చోటుచేసుకోవడం ఆందోళన కలిగించింది. ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (పీఎస్‌సీడబ్ల్యూయూ-టీయూసీఐ) రాష్ట్ర కోశాధికారి సీపై పుల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ. శరత్ ఈ సంఘటనపై స్పందిస్తూ కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి, కుటుంబానికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ఖమ్మం సిటి, డిసెంబరు 20, మహా:** ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ ఎంఆర్ఎఫ్) చెక్కులను శుక్రవారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు అందజేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్లో గల క్యాంప్ ఆఫీసులో 54 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, బొర్రా రాజశేఖర్ పంపిణీ చేశారు. తద్వారా మొత్తం రూ. 13లక్షల 81,500 మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కొప్పుల చంద్రశేఖర్, బొర్రా రాజశేఖర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల పక్షాన నిలుస్తోందని తెలిపారు. అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తోందని, ఆపత్కాలంలో అండగా నిలుస్తోందని అన్నారు. ఆరోగ్య భరోసానందిస్తూ.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను.. సకాలంలో లబ్ధిదారులకు అందేలా చూస్తోందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజలకు.. మేలు జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

## ఉచిత కుట్టు మిషన్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం



**ఖమ్మం సిటి, డిసెంబరు 20, మహా:** తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు అందించనుంది. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అజ్గర్ ప్రకటనలో మైనారిటీ మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.నిరుపేద, నిరాశ్రయులు, వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, అనాథలు, ఒంటరి మహిళలు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. దరఖాస్తుదారులు తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలి. రేషన్ కార్డు లేకపోతే, గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం లక్షన్నర, పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షలు మించకూడదు. దరఖాస్తుదారుల వయస్సు 18 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. దరఖాస్తుతోపాటు ఆధార్ కార్డు, వయస్సు ధృవీకరణ పత్రం, కనీసం 5వ తరగతి విద్య అర్హత పత్రం సమర్పించాల్సి ఉంటుంది. తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఇతర ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ ద్వారా పొందిన టైలరింగ్ సర్టిఫికేట్ ఉండవచ్చు.

## ఎరువుల షాపులను తనిఖీ చేసిన ఏడిఏ

**ముదిగొండ డిసెంబర్ 20(మహా న్యూస్ ):** రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర అన్నారు.ఈసందర్భంగా ఆయన మండలంలోని వల్లభిలో, ధాన్యం కొనుగోలు కేంద్రంతోపాటు, గోకినేపల్లిలో ఎరువుల గిడ్డింగును సందర్శించి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యాసంగి పంటలకు తగిన మోతాదులో డిఏపి,యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలని ఎరువుల డీలర్స్ కు ఆయన సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలన్నారు.



# ఖమ్మం కలెక్టర్ మానవత్వం

**ఖమ్మం, డిసెంబర్ 20:మహా:** త్రీ టౌన్ జహీర్ పూర్ చౌరస్తాలో నాలుగు చక్రాల బండిపై పల్లీలు అమ్ముకుంటూ జీవనాధారం కల్పించుకుంటున్న దివ్యాంగురాలు దుంగ్రోత్ కమల జీవితం తీరును ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మానవత్వంతో మార్చేశారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నగర పర్యటనలో కమల పల్లీ బండి వద్ద కారును ఆపారు. కమల "పల్లీలు కావాలా సార్?" అని అడిగింది. కలెక్టర్ చిరునవ్వుతో స్పందించి ఆమె పరిస్థితిని తెలుసుకున్నారు. కమల "నేను మా అమ్మ మాత్రమే ఉన్నాం, జీవితాన్ని గడపడం కష్టమవుతోంది" అని తన ఆవేదనను వివరించింది. ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్ ప్రభుత్వం తరపున ఆమెకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు వెంటనే ఫోన్ చేసి, కమల కోసం రుణం మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మెప్మా డీఎంసీ సుజాత, టీఎంసీ సుజాత, సీవో రోజా ఆధ్వర్యంలో స్థానిక బ్యాంక్‌తో సంప్రదించి కేవలం ఐదురోజుల్లోనే రూ.1 లక్ష వ్యాపార రుణం మంజూరైంది. ఈ రుణ చెక్కును కమలకి అందజేశారు. భవిష్యత్తులో కూరగాయల వ్యాపారం స్థాపించేందుకు కమలకు సకల ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఉదంతం ద్వారా కలెక్టర్ మానవత్వంతోనే కాక, ప్రభుత్వ సహాయ సహకారాలు అవసరమైన వారికి అందించడంలో చేసిన కృషి ప్రశంసనీయమైంది.



## పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలి

**నేలకొండపల్లి, డిసెంబర్ 20:మహా:** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మనమంతా కలిసి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం నేలకొండపల్లి మండల కేంద్రం సింగిరెడ్డిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అద్భుతంగా జరుపుతున్నందుకు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. పాఠశాలల్లో పిల్లల కోసం పనిచేయడంలో వచ్చే సంతృప్తి దేనిలో రాదని కలెక్టర్ తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం ప్రణాళికాబద్ధంగా మనమంతా కలిసి పనిచేయాలని అన్నారు. పిల్లల హాజరు, పాఠశాలలో నాణ్యమైన బోధన, ఆంగ్ల బోధన, కెరియర్ గైడెన్స్ వంటి వివిధ అంశాలలో విద్యార్థులకు తోడుగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలు పాఠశాలకు రెగ్యులర్ గా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలకు విద్యార్థులు రాని పక్షంలో వెంటనే ఫాలో అప్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన చంద్రకళ



**ఖమ్మం, డిసెంబర్ 20: మహా:** పోలీస్ కమిషనర్ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏవో) గా బి. చంద్రకళ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ఈ బాధ్యతలను చేపట్టారు. ఆ తర్వాత చంద్రకళ, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేశారు. వారిద్దరి మధ్య అధికారికంగా సమీక్షా చర్చలు జరిగాయి.పదోన్నతితో ఖమ్మం బదిలీ వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సెక్షన్ సూపరింటెండెంట్‌గా సేవలందించిన చంద్రకళ ఇటీవల పదోన్నతితో ఏవోగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు. కొత్త బాధ్యతలపై ఆమె ఆఫీసర్‌ల సహకారంతో మెరుగైన సేవలందిస్తానని పేర్కొన్నారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం



**కారేపల్లి, డిసెంబర్ 20, మహా:** కారేపల్లి మండలం గిద్దవారిగూడెంలో ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం మంద్రు పుల్లయ్య గురుస్వామి, కేలోత్ రవి గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ స్వాములందరికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప దీక్షలో నలభై రోజులు కఠిన నియమాలను పాటించడం ద్వారా భక్తులు ఆధ్యాత్మిక శక్తిని పొందుతారని, శబరిమలై యాత్ర భక్తులకు అపూర్వ అనుభవాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.

# వన్‌టర్మ్ రిజర్వేషన్

## ఐదేళ్ళకోకసారి రిజర్వేషన్ల మార్పు

## ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్న పోటీకి అర్హత

## వచ్చే ఎన్నికల నుంచే అమలు..




**పాలేరు, డిసెంబర్ 20,మహా:** తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వం చేపట్టిన నూతన విధానాన్ని రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. పంచాయతీ రాజ్ చట్టంలో మార్పులు చేస్తూ పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లును గురువారం అసెంబ్లీలో పాస్ చేసింది.. దీంతో స్థానిక ఎన్నికల్లో అనేక మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఇక నుంచి గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఐదేండ్లకోసారి రిజర్వేషన్లు మారనున్నాయి. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, జడ్పీ ఛైర్మన్ల రిజర్వేషన్లు ప్రస్తుత ఎన్నికల్లో మారనున్నాయి.. గత ప్రభుత్వం రిజర్వేషన్లు వరుసగా రెండు సార్లు వచ్చే విధంగా చట్ట సవరణ చేయగా, ఆ చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం రద్దు చేసింది. ఒక రిజర్వేషన్ రెండు దఫాలుగా కాకుండా ఒకే సారి ఉండే విధంగా పంచాయతీరాజ్ చట్టంను తెలంగాణ ప్రభుత్వం సవరణ చేసింది. 2018లో ఆనాటి టీఆర్ఎస్ ప్రభుత్వం మార్పులు చేసింది. ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉన్న వారు సైతం గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు సోమవారం అసెంబ్లీలో మూడు గంటల పాటు జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలలో రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేసింది. ఇప్పటి వరకు ఒక సారి రిజర్వేషన్ ఖరారు అది పదేండ్ల పాటు (రెండు టర్మ్‌లు) కొనసాగేది. కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిని ఒక టర్మ్‌కు కుదించింది. దీని ప్రకారం ప్రతి ఐదేండ్లకోసారి రిజర్వేషన్లు మారనున్నాయి. రిజర్వేషన్‌ను ఒక సారే (ఒక టర్మ్) అమలు చేయాలని వినతులు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు చట్టానికి ప్రతిపాదించిన సవరణలకు కేబినేట్‌ఆమోదం తెలిపింది. చట్ట సవరణతో గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీ ఛైర్మన్‌లకు సంబంధించిన అన్ని రిజర్వేషన్లు మారనున్నాయి. ఇందుకు సంబంధించిన బిల్లును అసెంబ్లీలో పాస్ చేసింది. ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలున్నా పోటీకి అవకాశం ఇద్దరు కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉన్న తల్లిదండ్రులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పించింది. ఈమేరకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గతంలో ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్న తల్లిదండ్రులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇప్పటి వరకు అనుమతి లేదు. దీంతో ముగ్గురు, అంత కన్నా ఎక్కువగా పిల్లలున్న వారు పోటీ చేసేందుకు అనర్హులుగా ఉండేవారు. అలాంటి వారికి సైతం ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించాలని కొంత కాలంగా ప్రభుత్వానికి వినతులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో చట్టానికి ప్రభుత్వం సవరణలు చేసింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంత మంది పిల్లలు ఉన్నా పోటీ చేయవచ్చు.

### సర్పంచ్‌లు తప్పులు చేస్తే కలెక్టర్లకు తొలగించే పవర్స్

సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లతో పాటు వార్డు సభ్యులు, ఎంపీటీసీ, జడ్పీటీసీలు తప్పు చేస్తే తొలగించే విషయంలో కలెక్టర్‌లకు మరిన్ని అధికారాలు ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకున్నది. దీనితో పాటుగా అనర్హత వేటు వేసే విషయంలోనూ చట్ట సవరణ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ఖర్చు, ఈవీఎంలు, బ్యాలెట్బ్యాక్సుల వినియోగం విషయంలోనూ చట్ట సవరణకు ఆమోదం తెలిపారు. వీటితో పాటుగా అసెంబ్లీలో ఆమోదించనున్న పలు బిల్లులకూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇంతకు ముందు సర్పంచ్, ఉప సర్పంచ్ లను తొలగించే అర్హత ఎవరికి ఉంది అనే విషయంపై తర్జనభర్జన ఉంది. పూర్తి స్థాయిలో అర్హత ఎవరికి లేదు. కలెక్టర్లు సస్పెండ్ చేసిన కోర్టు ద్వారా తిరిగి అర్హత తెచ్చుకొనే వారు. తద్వారా కలెక్టర్ తీసుకున్న నిర్ణయానికి విలువ లేకుండా పోయింది. అందుకే తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది.

### హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు..

పంచాయతీ రాజ్ చట్టంలో పలు మార్పులు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పదేళ్ళపాటు ఒకే రిజర్వేషన్ కొనసాగింపును తొలగించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నిర్ణయం వల్ల అనేక కులాల వారికి పోటీ చేసే అవకాశం వస్తుందన్నారు. అలాగే ఇద్దరు పిల్లలకు పైగా ఉన్న వారు కూడా పోటీ చేసే అవకాశం కల్పించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. అందుకు గాను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## జీళ్ళచెరువులో ఇందిరమ్మ ఇండ్ల సర్వే



**పాలేరు, డిసెంబర్ 20,మహా:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను నమోదు చేసే ఇంటింటా సర్వే కార్యక్రమం వేగంగా సాగుతున్నది. గత వారం రోజులుగా సర్వే కొనసాగుతుండగా శుక్రవారం జీళ్ళచెరువు కొత్త బజార్ లో జీళ్ళచెరువు పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఇరిగేషన్ ఏఈ కోటేశ్వరరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సమక్షంలో సర్వే కార్యక్రమం వేగవంతంగా జరుగుతుంది . తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులు ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ప్రత్యేకంగా ఇందిరమ్మ యాప్ ఏర్పాటు చేయగా, ఆ యాప్ లో కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసేందుకు గాను ఇంటింట సర్వే కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుంది. లబ్ధిదారులు తమ వివరాలను చెబుతుండగా పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ యాప్ లో నమోదు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకులు పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, ఐతగాని వెంకటరమణ, తమ్మరబోయిన శైలజ, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, ముద్రబోయిన వెంకటనర్సయ్య, బాలబోయిన శ్రీనివాస్, సిబ్బంది గోపి రమేష్, బాలబోయిన గోపి పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను అవమానించడం దేశద్రోహమే: పుల్లమ్మ



**నేలకొండపల్లి, డిసెంబర్ 20 మహా:** .రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమానించడం బిజెపి అహంకార ధోరణికి పరాకాష్ట అని మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్, పెంటమళ్ళ పుల్లమ్మ కోనాయిగూడెం.. పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తురక పాపయ్య, కొచ్చర్ల శ్రీనివాసరావు, వడ్లమూడి నరసయ్య,మేకల వెంకటేశ్వర్లు ,పాకనాటి కన్నారెడ్డి, పి మాధవి, పాకనాటి సంగీత, విజయబాబు, ఆనం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## రాజకీయ నాయకులు అసహించుకుంటున్నారు

**నేలకొండపల్లి, డిసెంబర్ 20 మహా:** ప్రస్తుత రాజకీయ నాయకుల మాటలను ప్రజలు అసహించుకుంటున్నారని... పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి అన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో శుక్రవారం పర్యటించారు. అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఎన్నికల వరకే రాజకీయాలు అని... అ తరువాత ప్రజలకు సేవ చేయటమే నా అభిమతం అన్నారు. రాజకీయాలు అనేది ఒక పార్టు మాత్రమేనని పేర్కొన్నారు. కానీ య్యూమన్ రిలేషన్స్... పర్సనల్స్ -రిలేషన్స్ దెబ్బతినకూడదని అన్నారు. కానీ ప్రస్తుతం రాజకీయనాయకుల మాటలు బాదేస్తుందని అన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, వెన్నబోయిన శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, మరికంటి రేణుబాబు, కమదన ప్రవీణ్, చెరువు నరసింహారావు, లింగస్వామి పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు స్థలాలు ఇవ్వాలని కలక్టర్‌కు వినతి



**నేలకొండపల్లి, డిసెంబర్ 20 మహా:** నేలకొండపల్లి లో జాతియ రహదారి కింద ఇళ్ల స్థలాలు పోయిన జర్నలిస్ట్ లతో పాటు అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ టియుడబ్ల్యుజె (ఐజెయు) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వినతిపత్రం సమర్పించారు. మండల కేంద్రంలోని సింగారెడ్డి పాలెం పాఠశాల వార్షికోత్సవానికి హాజరైన కలెక్టర్ కు జర్నలిస్ట్‌లు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. మీడియా రంగంలో ఏండ్ల తరబడి పనిచేస్తున్న జర్నలిస్టులు అద్దె ఇండ్లలో ఇబ్బందులు పడుతున్నారని.. ప్రజా సేవలో నిమగ్నమవుతున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు నేలకొండపల్లిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు పెంటమల్ల కోటయ్య, పోలంపల్లి నాగేశ్వర రావు, అత్తులూరు హనుమంతరావు, ఎస్ నరసింహారావు మల్లెల ఉపేందర్, గొలుసు ఆంజనేయులు, చిర్రా ముక్కంటి ,సంజయ్, తుమ్మా ఉపేందర్ పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులుగా మండల వాసులకి స్థానం





**బోనకల్,డిసెంబర్ 20, మహా:** సత్తుపల్లి పట్నంలో జరిగిన సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా 22వ మహాసభల్లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీలో మండల కేంద్రానికి చెందిన ఇద్దరికీ స్థానం దక్కింది. జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నికైన దొండపాటి నాగేశ్వరరావు మండలం రావినూతల గ్రామ వాస్తవ్యుడు గత మూడు పర్యాయాలు బోనకల్ మండల సిపిఎం పార్టీ కార్యదర్శిగా జిల్లా కమిటీ సభ్యులుగా ఉండి డిసెంబరు 19 న జరిగిన జిల్లా మహాసభలో రెండవసారి జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడిన కామ్రేడ్ దొండపాటి నాగేశ్వరరావుతో పాటు,మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన మంద సైదులు,మూడు పర్యాయాల నుండి మధిర మండల కార్యదర్శిగా పనిచేస్తూ నూతనంగా జిల్లా కమిటీ సభ్యునిగా ఎన్నికైన కామ్రేడ్ మంద సైదులుకు మండల కమిటీ నాయకులు,వివిధ గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

## విద్యా, విజ్ఞానిక మహాసభలు విజయవంతం చేయండి.



**నేలకొండపల్లి, డిసెంబర్ 20 మహా :** డిసెంబర్ 28 ,29 ,30 తేదీలలో నల్లగొండలో జరిగే టీఎస్ యుటిఎఫ్ ఆరవ విద్యా వైజ్ఞానిక మహాసభలు విజయ వంతం కావాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు కోరినారు. ఈరోజు నేలకొండపల్లి మండల కేంద్రంగా జరిగిన రాష్ట్ర మహాసభల కర పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి యుటిఎఫ్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. కర పత్రిక ఆవిష్కరణలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ అప్ప నర్సింపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య , చెన్నారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాణిశ్రీ మరియు యుటిఎఫ్ మండల అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శి తొర్తి గురవయ్య , మరియు ఉపాధ్యాయులు రాంబాబు వేణు, సత్యనారాయణ,వెంకటేశ్వర్లు, ప్రతిమ,గోపాల్ రావు మొదలగు వారు పాల్గొన్నారు

# మహిళలు స్వశక్తితో ఎదగాలి

## స్త్రీ టీ యూనిట్ షాప్ ను ప్రారంభించిన ఎస్సై





**చింతకాని డిసెంబర్ 20 (మహా):** మహిళలు స్వశక్తితో ఎదిగినప్పుడే పరిపూర్ణ అభివృద్ధి చెందుతారని చింతకాని శిక్షణ ఎస్సై రమేష్ తెలిపారు మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో ఇందిర క్రాంతి పథకం ద్వారా ఏర్పాటుచేసిన స్త్రీ టి యూనిట్ షాపును శుక్రవారం వారు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ సెర్ప్ ద్వారా నిరుపేదలైనటువంటి మహిళలకు జీవనోపాధి కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు ఇట్టి స్త్రీ టీ షాపును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం తిరుమలరావు సిసి మమత షాప్ యజమాని జొన్నలగడ్డ మల్లేశ్వరి వివోఏలు పాల్గొన్నారు

# మొదటిరోజు విజయవంతమైన ద్యానోత్సవం

**పాలేరు, డిసెంబర్ 20,మహా:** కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో మూడు రోజుల ధ్యాన ఉత్సవం శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటిరోజున ద్యానోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూసుపంచి మాజీ సర్పంచ్ చెన్న మోహన్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా కుసుమంచి ప్రజానీకానికి ఇంత మంచి కార్యక్రమం అందజేస్తున్న హార్ట్ ఫుల్ నెస్ సంస్థ వారిని అభినందించారు. మిగతా రెండు రోజులు జరుగు ధ్యాన ఉత్సవం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజలందరూ దీనిని వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఖమ్మం హార్ట్ ఫుల్ నెస్ కోఆర్డినేటర్ టి నరసింహా చారి మాట్లాడుతూ సమగ్ర ఆరోగ్యానికి ద్యానం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ ట్రైనర్స్ ఏ నరేందర్, కె అనురాధ, ఎన్ కరుణాకర్, వేల్లంపల్లి రాజేంద్రప్రసాద్, ఎం కవిత, బి జ్యోతి, పి అరుణ, మోహన్ మురళీ, గ్రామ పెద్దలు భారీ భద్రం, బోనగిరి రాజేంద్రప్రసాద్, అద్దంకి ఉపేంద్ర చారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట ప్రకారం పిల్లలను దత్తత తీసుకోవాలి

**ఖమ్మం, డిసెంబర్ 20: మహా:** అనాథ పిల్లలను తల్లిదండ్రులు చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, స్త్రీ–శిశు సంక్షేమ శాఖ ఆధీనంలో ఉన్న ఇద్దరు పిల్లల దత్తత ప్రక్రియను కలెక్టరేట్ లో చేపట్టి, దరఖాస్తు చేసిన అమెరికా, ఖమ్మం కు చెందిన దంపతులకు పిల్లలను అప్పగించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు న్యాయ బద్ధమైన బిడ్డగా మారతారని, దత్తత పిల్లలకి ప్రభుత్వం ద్వారా చట్ట భద్రత కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ పిల్లలకి దత్తత ప్రక్రియ ద్వారా తల్లిదండ్రులుకి అందించడం వలన వారికి బంగారు భవిష్యత్తు లభిస్తుందని ఆయన తెలిపారు.

# మా భూములు మాకు ఇప్పించండి

**నేలకొండపల్లి, డిసెంబర్ 20 మహా:** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం లో అసైన్డ్ భూములను ఆక్రమించారని దళితులు ఫిర్యాదు చేయటంతో అధికారులు శుక్రవారం విచారణ చేపట్టారు. గ్రామంలో 18.26 ఎకరాల ను 16 మంది దళితులకు అసైన్డ్ భూమి ని ప్రభుత్వం అందించారు. కానీ ఆ భూములు గ్రామానికి చెందిన కొంత మంది ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నారని బాధిత దళితులు తహశీల్దార్, ఎస్సై కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎస్సై పి.సంతోష్ క్షేత్ర స్థాయి లో విచారణ చేపట్టారు. దళితులు వద్ద ఉన్న రికార్డులను పరిశీలించారు. మా భూములు మాకు ఇవ్వాలని కోరుతున్న వారిని బెదిరిస్తున్నారని బాధితులు ఫిర్యాదు చేశారు. ఆక్రమణ చెర లో ఉన్న ఆన్ సైడ్ భూములను స్వాధీనం చేసుకుని తమకు అప్పగించాలని బాధితులు కోరుతున్నారు. ఈ సందర్భంగా బాధితుడు సూరేపల్లి శ్రీను మాట్లాడారు....తమ కు పట్టాలు ఉన్నప్పటకీ దౌర్జన్యంగా భూములను ఆక్రమించుని సాగు చేస్తున్నారని వాపోయారు. మా భూములు మాకు అప్పగించకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# సింగరేణి భూ నిర్వాసితుల సమస్యను పరిష్కరించండి

**సత్తుపల్లి, డిసెంబర్ 20: మహా:** మండల పరిధిలోని జలగం వెంగళరావు, కిష్టారం సింగరేణి గనుల విస్తరణలో భూములు కోల్పోయిన కిష్టారం, కొత్తూరు గ్రామాల రైతులకు తక్షణ పరిష్కారం చూపాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కిష్టారం గ్రామస్తులు గని విస్తరణ లో కోల్పోతున్న 36.12 ఎకరాల భూమికి ఎకరాకి 30 లక్షల రూపాయలు నష్టపరిహారంగా అందించాలని,రైతుల న్యాయపరమైన డిమాండ్ ను ప్రభుత్వంతో మాట్లాడి తక్షణమే



తమకు న్యాయం జరిగేలా చూడాలని దయానంద్ కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ తక్షణమే ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే సమస్యలు పరిష్కరించే విధంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు నరుకుకుళ్ళ. అప్పారావు గ్రామస్తులు హాజరయ్యారు.

# రాజకీయ కక్ష సాధింపుతో తప్పుడు కేసులు

**ఖమ్మం, డిసెంబర్ 20 , మహా:** రాజకీయ కక్ష సాధింపు లో భాగంగానే కేటీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు కేసులు బనాయిస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కేటీఆర్‌పై నమోదైన కేసును తీవ్రంగా ఖండించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, బానోతు చంద్రావతి, మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, గుండాల (ఆర్.జె.సి) కృష్ణ పాల్గొన్నారు. వారు కేటీఆర్‌పై కేసును రాజకీయ కక్ష సాధింపుగా అభివర్ణించారు. సమావేశంలో బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ, కేటీఆర్ రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తుండగా, రేవంత్ రెడ్డి సర్కారు ఆయనపై తప్పుడు కేసులు పెట్టడం నిరుద్దేశమైన చర్య అని



విమర్శించారు. ఫార్ములాఈ రేసింగ్ ద్వారా తెలంగాణకు రూ.700 కోట్లు లాభం వచ్చినా, దాన్ని దురుద్దేశంతో అసత్య ఆరోపణల ద్వారా దెబ్బతీయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో రూరల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, సద్దం షేక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిని పరామర్శించిన జనసేన నేతలు

**ఖమ్మం సిటి, డిసెంబరు 20, మహా:** దానవయిగూడెం బీసీ గురుకుల హాస్టల్లో ఎలుకల దాడి కారణంగా గాయపడ్డ విద్యార్థినిని ఖమ్మం మమతా ఆసుపత్రిలో జనసేన పార్టీ ఖమ్మం శాసనసభ ఇంచార్జి రామకృష్ణ మిరియాల పరామర్శించారు. విద్యార్థినికి తగిన చికిత్స అందించాలని కోరుతూ హాస్టల్లోని సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, శుభ్రతపై ఆరా తీశారు.గురుకులాల్లో చదువుతున్న పిఎస్సి, పిఎస్టి, బిసి, మైనారిటీ విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతూ వారి భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోందని రామకృష్ణ మిరియాల విమర్శించారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యంపై మరింత జాగ్రత్త తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు బండారు రామకృష్ణ, నగర కమిటీ ఉపాధ్యక్షులు బానోత్ దేవేందర్, రఘునాథపాలెం మండల అధ్యక్షులు సచ్చు శ్రవంత్, నగర కమిటీ కార్యదర్శి లింగాల పుల్లారావు, దుండుగుల నాగరాజు, నారపోగు ప్రభాకర్ పాల్గొన్నారు. విద్యార్థి విభాగం అధ్యక్షుడు గంజి ఉదయ్, ప్రధాన కార్యదర్శి రాకేష్, ఉపాధ్యక్షుడు విజయ్ హాజరయ్యారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

బోనకల్, డిసెంబరు 20, మహా: మండల పరిధిలోని రావినూతల గ్రామంలోని బి.సి కాలనిలో గురువారం బోరా సతీష్ ఆధ్వర్యంలో పరలోకపు గవిని మినిస్టర్ వారిచే సెమీ క్రిస్మస్ సువార్త కూడిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరై ఏసుక్రీస్తు ఆరాధిస్తూ ప్రార్ధనలు భజనలు నిర్వహించారు. పాస్టర్ షాలేము మాట్లాడుతూ ఏసుక్రీస్తు రాకడ వల్ల ప్రపంచానికి జరిగే గురించి మేలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక దైవజనులు పాస్టర్ బి అబ్రహం మణి,క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

